క్లుప్తంగా

రేపు బీసీ రాజకీయ జాగృతి సదస్సు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీసీలలో రాజకీయ చైతన్యం కలిగించేందుకు బీసీ రాజకీయ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 10 న నారాయణగూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో 'తెలంగాణ రాజకీయాలు, మన పాత్ర'అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు పడాల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈ సదస్సుకు బీజేపీ అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్, తెలంగాణ ఆత్మగౌరవ వేదిక అధ్యక్షురాలు ఇందిరాశోభన్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్‌లతో పాటు కవులు, కళాకారులు, రచయితలు, న్యాయవాదులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొంటారన్నారు. బీసీల అభివృద్ధి జరగాలంటే రాజకీయ చైతన్యం రావాలని ఆకాంక్షించారు.

దూరవిద్యలో కెరీర్ గైడెన్స్‌పై ఉచిత శిక్షణ

కాచిగూడ: దూరవిద్యలో ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ (వన్ సిట్టింగ్), డిగ్రీ, పీజీ కోర్సులలో కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్‌పై ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రైవేట్ ఉద్యోగులు, నిరుద్యోగులు, పార్టుటైమ్ ఉద్యోగం చేస్తూ.. ఉన్నత చదువులు చదవాలని కోరుకునే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దిల్‌సుఖ్‌నగర్, కేపీహెచ్‌బీలోని తమ సెంటర్‌లలో స్వయంగా లేదా సెల్ 9885365232/242 నంబరును సంప్రదించాలని సూచించారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్‌గా లింగప్ప



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంయుక్త కన్వీనర్‌గా సీనియర్ సామాజిక, రాజకీయ, ఉద్యమ నాయకులు, శాస్త్రవేత్త పోర్ల లింగప్పను జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియమించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యలు మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ వరంగల్ పర్యటన సందర్భంగా బీసీ జనగణన, బీసీల చిరకాల డిమాండ్లపై కేంద్ర బీసీల మంత్రిత్వ శాఖ గురించి మాట్లాడకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై దర్యాప్తు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

'సిద్ధయోగి చరిత్రము' పుస్తకావిష్కరణ



సిద్ధయోగి గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ బి.చంద్రకుమార్ తదితరులు.

కాచిగూడ: విశ్వ బ్రాహ్మణ ధర్మపీఠం, సనాతన సాహిత్య పరిషత్ సంయుక్తాధ్వర్యంలో నారాయణగూడలో ప్రముఖ కవి, సాహితీవేత్త, జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోకూరి కాశీపత్యవధాని విరచితమైన 'సిద్ధయోగి చరిత్రము' (వ్యాఖ్యాన సహితం) గ్రంథాన్ని ఆవిష్కరించారు. గ్రంథ ప్రచురణ కర్త, సనాతన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు బాణాల మల్లికార్జునరావు, విశ్వ బ్రాహ్మణ ధర్మపీఠం సంచాలకులు శివానందం, డాక్టర్ త్రిమూర్తుల గౌరీశంకర్, డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు, నూతపాటి వెంకటరత్నశర్మ పాల్గొన్నారు.

నిమ్స్ డాక్టర్‌కు అరుదైన పురస్కారం

లక్డీకాపూల్: నిమ్స్ మూత్రపిండాల(నెఫ్రాలజీ) విభాగం అధిపతి ప్రొఫెసర్ స్వర్ణలతకు అరుదైన పురస్కారం లభించింది. బెస్ట్ హార్డ్ వర్కింగ్ ఉమెన్ విభాగంలో ఆమెకు ఈ పురస్కారం లభించింది. ఇటీవల నగరంలో జరిగిన ఇండి గ్లోబల్ హెల్త్ కేర్ సమ్మిట్ ఈ వేదికపై పంజాబ్ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ కార్తీక్ ఈ అరుదైన అవార్డును అందజేశారు. ఇండి గ్లోబల్ సంస్థ సీఈవో సుధీర్ గౌతమ్, నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, జమ్ము కశ్మీర్ డిజిటల్ మిషన్ డైరెక్టర్ శఫ్కత్ ఖాన్, వరల్డ్ బ్యాంక్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సుధా చంద్రశేకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలపై అవగాహన కల్పిస్తాం

మలక్‌పేట: సామాజిక సేవ చేయడంతో పాటు బ్యాంకులు అందించే వివిధ రుణాలపై పేద, మధ్య తరగతి ప్రజలకు అవగాహన కల్పిస్తామని బిక్కి సంస్థ ప్రతినిధి ఎ.కృష్ణమూర్తి తెలిపారు. మూసారంబాగ్ డివిజన్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, నూతన వ్యాపారాలకు లాభసాటి ఆలోచనలతో ముందుకొస్తే బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో పెట్టుబడి సాయం, ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

జనం గుండెల్లో కొలువైన జననేతకు నివాళి



నివాళులర్పిస్తున్న ముషీరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్

నల్లకుంట: జనం గుండెల్లో కొలువైన మహానేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్ఆర్‌టీపీ అంబర్‌పేట నియోజకవర్గ సీనియర్ నాయకుడు కుతాడి రవికుమార్ అన్నారు. శనివారం నల్లకుంటలో దివంగత వైఎస్ఆర్ 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా నల్లకుంటలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కేట్‌కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేసి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు.

ముషీరాబాద్‌లో..

ముషీరాబాద్: నియోజకవర్గంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అడిక్‌మెట్ డివిజన్‌లోని రాంనగర్ గుండు వద్ద వైఎస్ విగ్రహానికి ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిలో వైఎస్ పాత్ర కీలకమైందని పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్‌రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు పునాదులు వేసిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనాయాదవ్, డివిజన్ అధ్యక్షులు జంబిక తిరుమల్‌రావు, జోహెర్ హుస్సేన్, అభిషేక్ కెనడీ, పాశం అనిల్ కుమార్‌యాదవ్, జహీరుద్దీన్, గజ్జల రుషికేశ్, మేడి సురేష్, రామానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఏఐసీసీ ఫిషర్‌మెన్ కమిటీ కార్యదర్శి బిజ్జి శత్రువు ఆధ్వర్యంలో నివాళులర్పించి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. రాజు, కరణం సురేష్, రావుల శ్రీకాంత్, రామకృష్ణ, ఖదీర్, గణేష్, రాము, విజయశంకర్, కన్నా దానియల్ పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి చిరస్మరణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కు వద్ద దివంగత మాజీ సీఎం వైఎస్ఆర్ 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాగేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజు, వర్మ, రాములు, శివ, ఉదయ్, నాగసాయి, ఆనంద్, వల్లభరెడ్డి తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్ తదితరులు



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిజ్జి శత్రువు

మౌలిక వసతుల కల్పనకు కృషి



బర్కత్‌పురలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: నియోజకవర్గంలో అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం కాచిగూడ డివిజన్ బర్కత్‌పురలోని పలు కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణం స్పందించి క్షేత్రస్థాయిలో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జలమండలి డ్రైనేజీ సమస్యలపై మరింత శ్రద్ధతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వర్షాలు నేపథ్యంలో దోమలు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్, ఎంటమాలజీ విభాగం అధికారులకు సిబ్బందిని ఆదేశించారు. అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్, బీఆర్ఎస్ నేత దిడ్డి రాంబాబు, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి



విద్యార్థులకు నియామక పత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్

కాచిగూడ: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని తెలంగాణ యువతి మండలి, శ్యామలదేవి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య కుమారి అన్నారు. బర్కత్‌పురలోని కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు శనివారం ఆమె నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అనేక రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. రోజురోజుకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో విస్తృతమవుతున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. బట్టీ విధానానికి స్వస్తి చెప్పి పరిపూర్ణంగా విషయాన్ని గ్రహించాలని ఇష్టపడి చదివితేనే ఫలితం ఉంటుందన్నారు. కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ దీప్తి, శిరీషా, దీపానాయక్, చందన, ఆర్.సుదాల్జి, సానియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర విభజన హామీల్లో ఉన్న ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి మొండి చేయి చూపారని డీవైఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడల్లా అనేక హామీలను ఇస్తూ.. నెరవేర్చడం లేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ పెడతామని చెప్పి 9 ఏళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, వెంకటేష్‌లు విమర్శించారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. శనివారం డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుతో సుందరయ్య పార్కు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు హామీని నెరవేర్చలేదన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.డీ.జావేద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, అశోక్‌రెడ్డి, ఆస్మి, అనిల్, రఘు, స్టాలిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించండి



జలమండలి అధికారులతో కార్పొరేటర్ కె.రవిచారి

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ హరినగర్ సమోసా గల్లీలో కలుషిత నీటి సరఫరా అవుతుందని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారికి ఫిర్యాదు చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన డీజీఎం మోహన్‌కుమార్, మేనేజర్ శివకుమార్‌కు ఫిర్యాదు చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారులు నీటి సమస్యపై తనిఖీలు నిర్వహించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను కొనసాగించాలని వినతి



మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగ జేఏసీ చైర్మన్

కాచిగూడ: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న 1940 కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను (గెస్ట్ ఫ్యాకల్టీస్) 2023–24 అకాడమిక్ విద్యా సంవత్సరానికి కొనసాగించాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నీలం వెంకటేష్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రతినిధులు శనివారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీలం వెంకటేష్ మాట్లాడుతూ.. టెట్ నోటిఫికేషన్ వేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటి వరకు ప్రకటించలేదని టీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించి 6 నెలలు సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక శాఖ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం 1940 మంది అతిథి అధ్యాపకులను కొనసాగించాలన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి, సతీష్, తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ చింతల కిషోర్ కుమార్, జె.నాగేశ్వర్‌రావు, డాక్టర్ జె.సంతోష్, వెంకటేశ్వర్‌రావు, శేఖర్, కరుణాకర్ తదితరులున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : వినోద్ కుమార్

కాచిగూడ: రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న రీడిప్లాయిడ్ జూనియర్ లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర జూనియర్ కాలేజ్ రీడిప్లాయిడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం శనివారం మినిస్టర్స్ రెసిడెన్సీలో శనివారం బోయినపల్లి వినోద్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిడెడ్ సిబ్బంది ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది సర్వీస్ రెగ్యులరైజేషన్ చేసే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తానని ఆయన ఈ మేరకు హామీ ఇచ్చారు.

● రాష్ట్ర వ్యాప్తంగా 277 మంది సిబ్బందిలో ఇప్పటికే టీచింగ్ నాన్ టీచింగ్‌లో 165 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నారని ప్రతినిధి బృందం ఆయనకు తెలిపింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అనుభవం కలిగిన టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది ప్రభుత్వ కళాశాలలో సర్వీసు విలీనం చేయడం వల్ల ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం లేదని వారు తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర క్రీడా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌లను కలిసి వినతిపత్రాలను అందజేశారు. తెలంగాణ జూనియర్ కాలేజ్ రీడిప్లాయిడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్య, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ మధుర హిమబిందు, డాక్టర్ పద్మావతి, కె.విజేత, ఎ.మధుశీల తదితరులున్నారు.

నియామకం


చిక్కడపల్లి: వైజ్‌మెన్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ సెంట్రల్ ఇండియా రీజనల్ డైరెక్టర్‌గా చిక్కడపల్లికి చెందిన సంఘసేవకురాలు ఎస్తేర్ రాణి నియమితులయ్యారు. శనివారం నగరంలో జరిగిన వైజ్‌మెన్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్తేర్ రాణి మాట్లాడుతూ.. వైజ్‌మెన్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. రీజనల్ డైరెక్టర్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ అడిక్‌మెట్ ప్రధాన కార్యదర్శిగా వై. రఘు



ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా వై.రఘు నియమితులయ్యారు. ఈ మేరకు ముషీరాబాద్ మాజీ ఎమ్మెల్యే, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. చాలా ఏళ్లుగా అడిక్‌మెట్ డివిజన్‌లో బీజేపీ అభివృద్ధికి బూత్‌స్థాయి నుంచి పాల్గొనడమే కాకుండా పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. తనకు పదవీ ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు.

హుస్సేన్‌సాగర్ నాలాలో గుర్తుతెలియని మహిళ మృతదేహం



హిమాయత్‌నగర్: గుర్తుతెలియని ఓ మహిళ మృతదేహం హుస్సేన్‌సాగర్ నాలాలో వెలుగుచూసింది. స్థానికుల ఫిర్యాదు మేరకు సెక్రటేరియట్ (లేక్) పోలీసులు మృతదేహాన్ని శనివారం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. వివరాలివీ... సుమారు 40–45 ఏళ్ల మహిళ శవం హుస్సేన్‌సాగర్‌లో కనిపించింది. మహిళ బ్లూ కలర్ జాకెట్, గ్రీన్ కలర్ చీర ధరించినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి బంధువులు ఎవరైనా ఉంటే సెక్రటరియేట్ పీఎస్‌లో సంప్రదించాలని, ఎస్‌హెచ్ఓను ఫోన్: 87126 61598లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

టీచర్ అసభ్య ప్రవర్తన.. నిందితుడి అరెస్ట్

● ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు

ముషీరాబాద్: ఓ టీచర్ చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో స్కూల్‌కు వెళ్లని విద్యార్థినిని తల్లిదండ్రులు ఆరాతీయగా.. అసలు విషయం బయటపడటంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ జహంగీర్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్ డివిజన్ రిసాలగడ్డకు చెందిన ఎస్ఆర్‌కేనగర్‌లోని శ్రీసాయి స్కూల్‌లో ఓ బాలిక నాల్గో తరగతి చదువుతోంది. నర్సరీ నుంచి రోజూ రెగ్యులర్‌గా స్కూల్‌కు వెళ్లే ఆ చిన్నారి ఇటీవల సరిగ్గా వెళ్లకుండా 2–3 రోజులకు ఒకసారి వెళ్తుంది. తల్లి అడిగితే ఇతర కారణాలు చెప్పి స్కూల్‌కు వెళ్లకుండా తప్పించుకునేది. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా స్కూల్ వెళ్లనని చెప్పినట్టు సమాచారం. విద్యార్థిని చెప్పిన మాటలు పట్టించుకోని తల్లిదండ్రులు అదే స్కూల్‌లో చేర్పించారు. రోజూ మాదిరిగానే స్కూల్‌కు వెళ్లమని చెప్పి తల్లిదండ్రులు తమతమ పనులకు వెళ్లిపోయారు. 12.30 గంటల సమయంలో వచ్చి చూడగా చిన్నారి స్కూల్‌కు వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. వారు గట్టిగా నిలదీయగా ఆ స్కూల్‌లోని మ్యాథ్స్ సబ్జెక్ట్ టీచర్ రాజ్‌కుమార్ తనపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తాను స్కూల్‌కు వెళ్లనని చెప్పింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌ని పోలీసులు అరెస్టు చేసి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాస మంజుష సంపుటి ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న ఆచార్య ఇనాక్ తదితరులు

చిక్కడపల్లి: జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన వ్యాస మంజూష సంక్షిప్తతతో సృజనాత్మకంగా ఉంటాయని వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అభినందించారు. శనివారం రాత్రి త్యాగరాయగానసభలోని కళాసుబ్బారావు కళావేదికపై జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో నరసింహప్రసాద్ రచించిన వ్యాస మంజూష సంపుటిని ముఖ్యఅతిథిగా ఇనాక్ ఆవిష్కరించి మాట్లాడారు. వ్యాసాలలో నిరాడంబరంగా సున్నితంగా మనస్సుకు హత్తుకుంటాయన్నారు. నరసింహప్రసాద్ రచనలపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన మట్టా హారికను అభినందించారు. పొత్తూరి సుబ్బారావు, బైసదేవదాసు సంపుటిలో వ్యాసాలు సమీక్షించారు. నరసింహప్రసాద్ తన సంపుటిని లాంఛనంగా హిప్నోపద్మాకమలాకర్‌కు అంకితమిచ్చారు. నవలా రచయిత ఆచార్య ముదిగొండ శివ ప్రసాద్ అభినందనలు తెలిపారు.

టూవీలర్స్ మెకానిక్‌లను ఆదుకోవాలి



అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మారావు, అశోక్ తదితరులు

చిక్కడపల్లి: టూవీలర్స్ మెకానిక్‌లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ, ఏపీ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ టూవీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్‌లో సమావేశం నిర్వహించారు. ఏపీ టూవీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాయినేని ధర్మారావు, హెచ్ఎంఆర్ (హైదరాబాద్, మెదల్, రంగారెడ్డి) టూవీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు గుర్తించాలని రాయితీలతో రుణ సదుపాయాలు, ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ఏపీ సంఘం జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎంఆర్ ప్రధాన కార్యదర్శి నరేందర్‌యాదవ్, ముషీరాబాద్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్, బాలకృష్ణ, జగదీశ్ తదితరులున్నారు.

'మహిళలపై వివక్ష సరికాదు'

ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే



మాట్లాడుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వం మహిళలపట్ల వివక్షత చూపుతుందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే విమర్శించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వా కేంద్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దావలే మాట్లాడుతూ.. కేంద్రం పేద ప్రజలకు రేషన్ సరుకులు ఇవ్వడంలో వైఫల్యం చెందిందని దీంతో ఉపాధి అవకాశాలు సన్నగిల్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలను కూడా కార్మికులకు అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారన్నారు.

● మణిపూర్‌లో గత 65 రోజులుగా పేద వర్గాల వారికి తినడానికి తిండి కూడా లేదన్నారు. అక్కడ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

● పశ్చిమబెంగాల్‌లో ప్రజలు ఎన్నికలకు కూడా పోవడానికి భ భయపడుతున్నారన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఐద్వా జాతీయ అధ్యక్షురాలు, కేరళ మాజీ మంత్రి ఆర్.కె.శ్రీమతి కేంద్రానికి వ్యతిరేకంగా అక్టోబర్ 05న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని బహిరంగ సభకు తరలిన బీజేపీ నేతలు



బాగ్‌అంబర్‌పేట నుంచి..



కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్, పార్టీ కార్యకర్తలు

అంబర్‌పేట/ ముషీరాబాద్ జోన్ పరిధిలో ప్రధాని నరేంద్రమోదీ సభకు బీజేపీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వరంగల్‌లో జరిగిన సభకు హాజరయ్యారు. భాగ్‌అంబర్‌పేట నుంచి కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. బీజేపీ నేతలు వెంకట్‌రెడ్డి, చుక్క జగన్, సురేష్, రమేష్, వెంకటేష్‌ముదిరాజ్, సత్తిబాబు తదితరులున్నారు.

● అంబర్‌పేట నుంచి నాగభూషణం చారి, బీజేపీ నాయకులు భిక్షపతి, బ్రహ్మచారి, యాదగిరి, మైలారం రాజు, కృష్ణ ముదిరాజ్, తదితరులున్నాన్నారు.

● నల్లకుంట నుంచి బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేష్, సీనియర్ నాయకులు సురేష్‌యాదవ్, శ్యామ్‌రాజు, మహేష్ తదితరులున్నారు.

● కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్, బీజేపీ నేతలు సంతోష్ కుమార్, సుభాష్ పటేల్, శేర్‌సాగర్, అరవింద్, మల్లికార్జున్, దిలీప్, వాసు, ఓంప్రకాష్, ప్రతిభ, లావణ్య, కీర్తి, శాంతాబాయి, విజయ, సునీల్, ఆనంద్ ఎస్.రాము, రాజ్‌కుమార్ సూరి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేష్ అధ్వర్యంలో..